# సనత్‌నగర్‌ను మోడల్‌గా తీర్చిదిద్దాం

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

బేగంపేట్, అక్టోబర్ 25 : 2014 సంవత్సరానికి ముందు సమస్యలతో అస్తవ్యస్తంగా ఉన్న సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దినట్టు సనత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం తన ఎన్నికల ప్రచారాన్ని రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని మంజు టాకీస్, ఆవులమంద, నాగన్న దేవుడి, కళాసీగూడ, బర్దన్ కాంపౌండ్, కండోజీ బజార్‌లలో పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, మంగళ హారతులతో ప్రజలు మంత్రికి ఘనస్వాగతం పలికారు. 'శ్రీనన్న మీ వెంటే మేమున్నాం' అని పలువురు మద్దతు తెలిపారు. స్థానికులు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ శాలువాలతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.



అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

# బీజేపీకి ఆదరణ లేదు



బీజేపీ నేత ఎంఎస్ వాసును బీఆర్ఎస్‌లో చేరాలని ఆహ్వానిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

దుండిగల్, అక్టోబర్ 25 : మతతత్వ బీజేపీకి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఆదరణలేదని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతూ బుధవారం ఆయన సుభాశ్‌నగర్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎంఎస్ వాసు, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు గుబ్బల లక్ష్మీనారాయణను అపురూపకాలనీ, ఎస్ఆర్ నాయక్‌నగర్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరాల్సిందిగా ఎంఎస్ వాసు బృందాన్ని ఆహ్వానించారు. దీంతో వాసు అతడి అనుచరులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు సానుకూలంగా ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ అభివృద్ధిలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరమని, అభివృద్ధిని కాంక్షించే వారు బీఆర్ఎస్‌లో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడు ఆడబాల వెంకటరత్నం, అసెంబ్లీ సోషల్‌మీడియా కో-కన్వీనర్ ఎస్‌కే.అనోక్, డివిజన్ ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎండీ.అజీజ్, క్రిష్టియన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ దారెల్ల రవి, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నేను మీ బిడ్డను.. అండగా నిలవండి

**బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత**

కంటోన్మెంట్, అక్టోబర్ 25 : నేను మీ బిడ్డను.. నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కంటోన్మెంట్ ప్రజల కోసమే బతుకుతా.. ప్రజాసేవను వీడనని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత స్పష్టం చేశారు. బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డు కార్ఖానాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచి బీ ఫారం అందుకొని ప్రజల్లోకి వెళ్తున్న లాస్యనందితను ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారు. బొట్టు పెట్టి తిలకం దిద్ది మహిళలు ఆశీర్వచనలు అందించారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ.. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడాలేవని, ఇక్కడి పథకాలు ఇతర రాష్ట్రాల వారు కాపీ కొట్టి ఇప్పుడు అమలు చేస్తున్నారని తెలిపారు. పాదయాత్రలో బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్‌తోపాటు సీనియర్ నాయకురాలు నివేదిత,అహ్మద్, అక్తర్, మున్ను, ఫహీమ్, నిత్యానంద్, రాజు, దర్శన్, సత్యనారాయణ, సిరిల్, మురళీ, అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కార్ఖానాలో ఇంటింటికి ప్రచారం చేస్తుండగా బీఆర్ఎస్ అభ్యర్థికి స్వాగతం పలుకుతున్న ఓ మైనార్టీ మహిళ

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, అక్టోబర్ 25 : అభివృద్ధిని చూసి త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఓటర్లను కోరారు. చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ అంబేద్కర్ బస్తీలోని బీజేపీ పార్టీకి చెందిన సూల బాబు, పప్పి, జంగయ్య, చందర్, మురళి, సుధాకర్, సురేశ్, నవీన్‌లతోపాటు అధిక సంఖ్యలో మహిళలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పార్టీ కండువాలు మెడలో వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను కోరుతున్నాను అని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ చూపి కేటాయించిన కోట్లాది నిధులతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు ఆయన వివరించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనపై నమ్మకంతో ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్త చేగోని మల్లేశ్ గౌడ్, నాయకులు మద్దెల నరేశ్ గౌరిదేవి రాజు, జగదీశ్ గౌడ్, టవర్ శ్రీను, శివ గౌడ్, నిఖిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ కీలక నేత బీజేపీకి రాజీనామా

- పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కౌన్సిల్ పదవికి రాజీనామా చేసిన ఎంఎస్.వాసు
- రెండుమూడు రోజుల్లో తన అనుచర వర్గంతో బీఆర్ఎస్‌లోకి..



బీజేపీకి రాజీనామా చేసిన ఎంఎస్ వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ

దుండిగల్, అక్టోబర్ 25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. నియోజకవర్గం అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, గత తొమ్మిదేండ్లుగా పార్టీకి సేవలందిస్తున్న నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షణ్ముక శ్రీనివాస్(ఎంఎస్) వాసు తన ముఖ్య అనుచరుడు, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ సోషల్ మీడియా ప్రతినిధి గుబ్బల లక్ష్మీనారాయణ బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన లేఖను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి పంపించినట్లు స్పష్టం చేశారు. రానున్న రెండుమూడు రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆధ్వర్యంలో సుమారు 1000 మంది కార్యకర్తలతో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు స్పష్టం చేశారు. కాగా, నియోజకవర్గంలో ప్రస్తుతం ఆధిపత్యం చెలాయిస్తున్న నాయకుడి వ్యవహార శైలితో విసిగిపోయి తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. త్వరలోనే మరి కొందరు బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరేందుకు సమాయత్తం అవుతున్నారన్నారు.



**మరోసారి అవకాశం ఇవ్వండి : అరెకపూడి గాంధీ**

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్ ఫేస్-5తోపాటు హుడా కాలనీలో స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ బుధవారం స్థానిక కాలనీవాసులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లిలో ఎనలేని అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించి గెలిపించినట్లయితే రెట్టింపు అభివృద్ధి చేసి చూపుతానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– మాదాపూర్, అక్టోబర్ 25

## ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కలిసి మద్దతు ప్రకటించిన మేడ్చల్ జిల్లా వాసవి మిత్ర మండలి అధ్యక్షుడు పెద్ది నాగరాజుగుప్తా, రెబెల్లి శ్రీనివాస్‌గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ తదితరులు

చర్లపల్లి, అక్టోబర్ 25 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా వాసవి మిత్ర మండలి అధ్యక్షుడు పెద్ది నాగరాజుగుప్తా ఆధ్వర్యంలో ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కలిసి మద్దతు ప్రకటించి గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రోజురోజుకు వివిధ వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానాలు చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీ తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి మిత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది నాగరాజుగుప్తా, రెబెల్లి శ్రీనివాస్‌గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ, ప్రతినిధులు బాచెల్లి నవీన్‌గుప్తా, నంగునూరి అశోక్‌గుప్తా, బెలిదే భగవాన్ గుప్తా, నాగేశ్వర్‌రావు గుప్తా, చందా సంతోష్‌గుప్తా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.